# ఊసరవెల్లిలా పార్టీలు మారే వ్యక్తి 'కొమ్మూరి'



బచ్చన్నపేట మండలం పడమటికేశ్వాపూర్‌లో పల్లాకు హారతిపట్టి స్వాగతం పలుకుతున్న మహిళ

- ఏ ఊరి వాడవని నన్ను అడగడం సిగ్గుచేటు
- జనగామ ప్రాంత వాసినే.. రైతుబిడ్డను..
- దమ్ముంటే అభివృద్ధిలో పోటీపడాలి
- రేషన్‌కార్డు పట్టుకొస్తే చాలు.. పైసా ఖర్చులు లేకుండా వైద్య సేవలు
- సంక్షేమ ఫలాలు అందిస్తున్న కేసీఆర్‌ను ఆశీర్వదించండి
- బీఆర్ఎస్ జనగామ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి
- మండలంలో ఇంటింటి ప్రచారం
- అడుగడుగునా పల్లాకు ఘన స్వాగతం

బచ్చన్నపేట, నవంబర్ 14 : ఊసరవెల్లిలా రంగులు మార్చే వ్యక్తి కాంగ్రెస్ అభ్యర్థి కొమ్మూరి.. నన్ను నీది ఏ ఊరని అడుగుతున్నాడు.. తెలంగాణ పోరాటం చేసినప్పుడు అతడికి ఓట్లేస్తే వైఎస్సార్‌సీపీ అమ్ముడుపోయిండు. ఆ పార్టీ నుంచి బీఆర్ఎస్, అక్కడ నుంచి బీజేపీకి, ఇప్పుడేమో కాంగ్రెస్.. ఒక్కో ఎన్నికప్పుడు ఒక్కో పార్టీ మారే వ్యక్తి ప్రజలకు సేవ చేస్తాడంటే నమ్ముదామా..? అని జనగామ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి ప్రశ్నించారు. కొమ్మూరికి నీతి నిజాయితీ, దమ్ముంటే అభివృద్ధిలో పోటీపడు.. కానీ ఉత్త మాటలు మాట్లాడడం మానుకోవాలని ఆయన హితవు పలికారు. మంగళవారం బచ్చన్నపేట మండలం పడమటికేశ్వాపూర్ , నాగిరెడ్డిపల్లి, గంగాపూర్, నక్కవాని గూడెం, సదాశివపేట, నారాయణపూర్ గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ముందస్తుగా ప్రతి గ్రామంలో దేవాలయాల్లో ఆయన పూజలు చేశారు. మసీదుల్లో టోపీలు ధరించి ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరు గ్యారంటీలని కాంగ్రెస్ నాయకులు వస్తున్నారు.. జర జాగ్రత్త అని ప్రజలకు సూచించారు. బీఆర్ఎస్ హయాంలోనే సాగు, తాగునీరు, పంటకు పెట్టుబడి, పింఛన్లు, కేసీఆర్ కిట్, కల్యాణలక్ష్మి , షాదీముబారక్, రైతుబీమా వంటి ఎన్నో పథకాలు ప్రవేశపెట్టిన ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు. ప్రతిఒక్కరికీ ఆసరా పింఛన్లు ఇప్పించే బాధ్యత నాదేనన్నారు. అర్హులందరికీ గృహలక్ష్మి కింద ఇల్లు లేనివారికి ఇండ్లు మంజూరు చేపిస్తామన్నారు. సీఎం కేసీఆర్‌తో కొట్లాడైనా అత్యధిక ఇండ్లు తెస్తానన్నారు. ప్రతి గ్రామంలో ప్రజలు కోరే సమస్యలను దగ్గరుండి పరిష్కరిస్తానన్నారు. సౌభాగ్యలక్ష్మి కింద ప్రతి మహిళకు నెలకు రూ.3 వేలు అందించేందుకు కేసీఆర్ సిద్ధంగా ఉన్నారని చెప్పారు. వచ్చే నెల నుంచే గ్యాస్ సిలిండర్ కేవలం రూ.400కే అందిస్తామన్నారు. ఇక్కడ కాంగ్రెస్ తరఫున పోటీ చేస్తున్న కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి నన్ను లోకల్ కాదు.. ఆంధ్ర నుంచి వచ్చి పోటీలో ఉన్నాడని మాట్లాడడం సిగ్గు చేటన్నారు. తనది తరిగొప్పుల పక్కన సోడాషపల్లి, జనగామ జిల్లా వాసినని తెలిపారు. నేను పక్కా లోకల్ అని, రెండు సార్లు ఎమ్మెల్సీగా ఇక్కడి నుంచే గెలిచానని చెప్పారు. కొమ్మూరి అర్థరహిత ఆరోపణలు చేసి ప్రజలను తప్పుడుదోవ పట్టించడం అవివేకమన్నారు.

**ఉచితంగా వైద్య సేవలు..**

తనకు ఘట్‌కేసర్‌లో ఉన్న నీలిమా దవాఖానలో నియోజకవర్గ ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందిస్తానని పల్లా రాజేశ్వర్‌రెడ్డి వెల్లడించారు. ఏ ఊరి నుంచి రేషన్‌కార్డు పట్టుకుని దవాఖానకు వచ్చినా అన్నిరకాల పరీక్షలు చేయడంతోపాటు అవసరమైతే ఆపరేషన్లు ఉచితంగా చేయిస్తానని తెలిపారు. అనంతరం మందులు ఇచ్చి క్షేమంగా ఇంటికి పంపించే ఏర్పాట్లు చేస్తానన్నారు. ఇక వైద్యపరంగా ఎలాంటి ఇబ్బందులు పడే ఆస్కారం లేదన్నారు. తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన కేసీఆర్‌ను ఆశీర్వదించాలని, నన్ను నమ్మిన వ్యక్తిగా మీ దగ్గరకు కేసీఆర్ పంపించారని తెలిపారు. కారు గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

**పల్లాకు బ్రహ్మరథం పట్టిన ప్రజలు..**

మండలంలోని ఆరు గ్రామాల్లో పల్లా నిర్వహించిన ఎన్నికల ప్రచారానికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఏ ఊరికెళ్లిన అడుగడుగునా మంగళహారతులు పట్టి, నుదుట బొట్టి పెట్టి, శాలువాలతో సన్మానించిఘనంగా స్వాగతం పలికారు. పడమటికేశ్వాపూర్‌లో ప్రతి ఇంటి నుంచి మహిళలు తరలివచ్చి బతుకమ్మ, బోనాలతో స్వాగతం పలికారు. డప్పుచప్పుళ్లు, డీజేపాటలతో హోరెత్తించారు. కార్యకర్తలు పటాకులు కాల్చి సంబురాలు చేసుకున్నారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచులు, ఎంపీటీసీలు, ముఖ్యనాయకులు, రైతుబంధు సమితి జనగామ జిల్లా అధ్యక్షులు ఇర్రి రమణారెడ్డి, చల్లా సక్కుబాయి, చల్లా శ్రీనివాస్‌రెడ్డి, బాలమల్లు, తిరుపతిరెడ్డి, చెంద్రారెడ్డి, కృష్ణంరాజు, సర్పంచ్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు గంగం సతీశ్‌రెడ్డి, దూడల కనకయ్య, ఉపేందర్‌రెడ్డి, నరేందర్, షబ్బీర్, జావీద్, వినోద్, జిల్లా సందీప్, సందీప్‌గౌడ్, ఫిరోజ్, ప్రతాప్‌రెడ్డి, మధు, నరెడ్ల బాల్‌రెడ్డి, వెంకట్, స్వామి, రాజుగౌడ్, మద్దికుంట రాధ, మల్లారెడ్డి, కరుణాకర్‌రెడ్డి, నీల రమేశ్, మహేందర్‌రెడ్డి, గోపాల్, నరేందర్, ముత్యంరెడ్డి, కొండి వెంకట్‌రెడ్డి, ఆంజనేయులు, సిద్దిరాంరెడ్డి, పూర్ణచందర్, భవాని, శశిధర్‌రెడ్డి, మల్లేశ్‌గౌడ్, భాస్కర్‌రెడ్డి, తిరుపతి, ప్రభాకర్, వినయ్, సుశీల, రవీందర్‌రెడ్డి, అనిల్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, మాధవి, సంజీవరెడ్డి, భూపాల్, గోవర్ధన్‌రెడ్డి, యాదగిరి, ఆజీం, సిద్ధారెడ్డి, కిష్టయ్య, సర్దార్ తదితరులు పాల్గొన్నారు.



పల్లా సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న కాంగ్రెస్ నాయకులు

## అన్నివర్గాలకు అండగా బీఆర్ఎస్

చేర్యాల, నవంబర్ 14 : తెలంగాణలోని అన్నివర్గాలకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని, కాంగ్రెస్ నాయకుల అసత్య ప్రచారాలు నమ్మితే అభివృద్ధి కుంటుపడుతుందని బీఆర్ఎస్ జనగామ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. మండంలోని కొత్త దొమ్మాట గ్రామానికి చెందిన కాంగ్రెస్ వార్డు సభ్యుడు కొలిపాక శ్రీనివాస్, నాయకులు తిరుపతి, అంజయ్య, కొలిపాక వెంకటేశ్, కొలిపాక ఆంజనేయులు, బస్వరాజు కరుణాకర్, కొమ్మ రాజుల బాబుతోపాటు 50 మంది కార్యకర్తలు సర్పంచ్ భిక్షపతి, ఉపసర్పంచ్ బాబు ఆధ్వర్యంలో మంగళవారం బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరినవారికి పల్లా గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు.

## పల్లా రాజేశ్వర్‌రెడ్డిని ఆదరించండి

చేర్యాల, నవంబర్ 14 : బీఆర్ఎస్ జనగామ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డిని ఆదరించాలని పల్లా అనురాగ్‌రెడ్డి ప్రజలను కోరారు. మంగళవారం మండలంలోని వేచరేణి, కడవేర్గు గ్రామాల్లో బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి ఆయన ప్రచారం చేశారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను వివరించడంతోపాటు పల్లా విజయం సాధిస్తే చేర్యాల ప్రాంతానికి కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈ సందర్భంగా అనురాగ్‌రెడ్డి మాట్లాడుతూ జనగామ నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే పల్లాను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అనంతుల మల్లేశం, సర్పంచులు ఏనుగుల దుర్గయ్య, కొమ్ముల స్వప్న, ఎంపీటీసీ గదరాజు యాదగిరి, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు పొన్న సిద్ధులు, కో–ఆప్షన్ సభ్యుడు నాజర్, మాజీ సర్పంచ్ దుర్గారెడ్డి, నౌషద్ తదితరులు పాల్గొన్నారు.



చేర్యాల మండలం కడవేర్గులో ప్రచారం చేస్తున్న పల్లా అనురాగ్‌రెడ్డి

## సీఎం కేసీఆర్ సభాస్థలిని పరిశీలించిన సీపీ

చేర్యాల, నవంబర్ 14 : ఈనెల 18న చేర్యాల పట్టణంలో జరిగే సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభాస్థలిని మంగళవారం సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత, చేర్యాల సీఐ సత్యనారాయణరెడ్డి, ఎస్బీ ఇన్‌స్పెక్టర్ రఘుపతిరెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కార్యాలయం వెనక ఉన్న సభాస్థలిని పరిశీలించడంతోపాటు పార్కింగ్ ప్రదేశాలు, పరిసర ప్రాంతాలను సీపీ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఆమె వెంట ఎస్సైలు భాస్కర్‌రెడ్డి, బాలకృష్ణ, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## బీఆర్ఎస్ హయాంలో మున్సిపాలిటీ అభివృద్ధి

చేర్యాల, నవంబర్ 14 : బీఆర్ఎస్ హయాంలో చేర్యాల మున్సిపాలిటీ అన్ని విధాలా అభివృద్ధి చెందుతున్నదని మున్సిపల్ చైర్‌పర్సన్ స్వరూపారాణీశ్రీధర్‌రెడ్డి, వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్‌రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ పుర్మ వెంకట్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు ముస్త్యాల బాల్‌నర్సయ్య, జిల్లా గ్రంథాలయ కమిటీ సభ్యుడు మేడిశెట్టి శ్రీధర్ అన్నారు. మున్సిపాలిటీలోని 12 వార్డుల్లో బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డిని ప్రజలు ఆదరించాలని కోరుతూ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ మంగోలు చంటి, కౌన్సిలర్లు ఆడెపు నరేందర్, పచ్చిమడ్ల సతీశ్, జుబేదాఎక్బాల్, యాట కనకమ్మ యాదగిరి, నాయకులు మంచాల కొండయ్య, బీఆర్ఎస్‌వై ఇన్‌చార్జి శివగారి అంజయ్య, యాట యాదగిరి, కిశోర్, సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.



చేర్యాలలో ప్రచారం చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ స్వరూపారాణి

## జోరుగా ఇంటింటి ప్రచారం

చేర్యాల/కొమురవెల్లి/మద్దూరు, నవంబర్ 14 : జనగామ నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం జోరందుకున్నది. మంగళవారం చేర్యాల, కొమురవెల్లి, మద్దూరు మండలాల్లోని అన్ని గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పార్టీ శ్రేణులు ఉత్సాహంతో ఇంటింటికీ వెళ్లి మహిళలు, వృద్ధులు, యువతను కలిసి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. సీఎం కేసీఆర్ ప్రకటించిన మ్యానిఫెస్టో కరపత్రాలను ప్రజలకు అందజేస్తూ బీఆర్ఎస్ జనగామ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఆయా కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




చేర్యాల : పోతిరెడ్డిపల్లిలో బీఆర్ఎస్ ప్రచారం



కొమురవెల్లి : గురువన్నపేటలో నాయకుల ప్రచారం



మద్దూరు : ఓటు అడుగుతున్న సంతోష్‌కుమార్



మద్దూరు : యాదగిరి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిక


यूनियन बैंक ऑफ इंडिया — యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా — భారత ప్రభుత్వ రంగ సంస్థ

క్రెడిట్ రికవరీ శాఖ
రీజినల్ ఆఫీస్, సిద్దిపేట
మెయిల్: crld.rosiddipet@unionbankofindia.bank

**బంగారు ఆభరణాల బహిరంగ వేలం ప్రకటన**

దిగువ సకాలంలో చెల్లించని/ NPA బంగారు రుణ ఖాతాలకు బ్యాంక్‌కు తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాలు దిగువ జాబితా చేయబడిన దిగువ శాఖల యొక్క యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆవరణల వద్ద 29–11–2023న మ. 3.00 గంటలకు బహిరంగ వేలంలో విక్రయించబడతాయి. రుణ వివరాలు దిగువ విధంగా ఉన్నవి.

| క్ర. సం. | లోన్ నంబర్ | రుణగ్రహీత పేరు మరియు చిరునామా | స్థూల బరువు (గ్రాములలో) |
|---|---|---|---|
| **శాఖ:చిన్న కోడూర్ పోస్ట్, చిన్న కోడూరు తాలుకా, సిద్దిపేట జిల్లా, మెదక్, తెలంగాణ–502276. మొబైల్:9813917767** | | | |
| 1 | 425406540036611 | తీపిరెడ్డి రఘుపతి రెడ్డి, మాచాపూర్, చిన్నకోడూర్ మండలం, సిద్దిపేట–502276. మొబైల్: 9705334584 | 20.70 |
| 2 | 425406540036693 | సంగెం నాగవ్వ, భర్త. రాజాయ్, ఇంటి నం. 2–19, అలీపూర్ గ్రామం, చిన్నకోడూర్ – 502276. | 23.80 |
| 3 | 425406540036624 | చౌడారం విమలవ్వ, భర్త. RA, చౌడారం గ్రామం, చిన్నకోడూర్ మండలం– 502276. మొబైల్: 9963568050 | 20.90 |
| 4 | 425406540036227 | ఆదుల్ల రాణి శభ, భర్త. ఇంటి నం. 1–3/11, మాచాపూర్ గ్రామం, చిన్న కోడూర్– 502276. మొబైల్: 9908317201 | 49.00 |
| 5 | 425406540035314 | గాజుల సాయిలు, మాచాపూర్ గ్రామం, చిన్న కోడూర్– 502276 | 20.90 |
| **శాఖ:ములుగు SKLTS హార్టికల్చరల్ యూనివర్శిటీ, ములుగు, సిద్దిపేట జిల్లా –502279. మొబైల్:9701970383** | | | |
| 6 | 788406530000021 | రెడ్డి రెడ్డి శ్రీధర్ రెడ్డి, 2–81/1, ములుగు, నర్సంపల్లి – 502279. మొబైల్: 9073333888 | 23.20 |
| **శాఖ: హుస్నాబాద్, అక్కన్నపేట రోడ్, కరీంనగర్ జిల్లా, హుస్నాబాద్ - 505467, మొబైల్:8125073532** | | | |
| 7 | 111316540000966 | జిల్లెల అరుణ & వీరారెడ్డి, మహమ్మదాపూర్, హుస్నాబాద్, సిద్దిపేట–505467. మొబైల్: 9652868266 | 26.50 |
| **శాఖ: తుప్రాన్ ఇంటి నం. 12-108, తూప్రాన్, మెదక్, తెలంగాణ– 502334. మొబైల్ నం. 9000026536** | | | |
| 8 | 560991171704664 | బులుగు విజయ్ కుమార్, తూప్రాన్, మెదక్ – 502334. మొబైల్: 9502084651 | 31.80 |
| 9 | 560951005090905 | మోతుకు సత్యనారాయణ, ఇంటి నం. 6/201–A, శివానగర్ కాలనీ, తూప్రాన్, మెదక్ – 502334. మొబైల్ : 9440720028 | 50.00 |
| 10 | 560991171709465 | భవాని శ్యామల, ఇంటి నం. 1–51, కోనాయిపల్లి, తూప్రాన్, మెదక్–502334. మొబైల్: 9640765740 | 31.00 |

ఆసక్తి గల వ్యక్తులు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (శాఖ పేరు) పేరున రూ. 10,000/– DD/నగదు (వాపసు చేయబడేది) బయానాతో సహా వేలంలో పాల్గొనవచ్చును. ఎటువంటి కారణం తెలియజేయకుండా శాఖ మేనేజర్ వేలాన్ని అంగీకరించవచ్చును /తిరస్కరించవచ్చును/ వాయిదా వేయవచ్చును/ రద్దు చేయవచ్చును.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తరఫున